ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 56 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 22 జూన్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# 70 ఏళ్లలోనూ యవ్వనంగా..

## యోగా డేలో సీక్రెట్ చెప్పిన ప్రధాని మోదీ!



**న్యూఢిల్లీ, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మోదీ పలు కీలక సూచనలు చేశారు. యోగా అనేది సంవత్సరంలో ఒక రోజులా మారకూడదని.. జీవితంలో ఒక భాగమవ్వాలని పిలుపునిచ్చారు. 70 ఏళ్ల వయస్సులోనూ రోగాల బారి నుంచి కాపాడుకోవాలంటే యోగాని ప్రాక్టీస్ చేయాలని సూచించారు. యోగా 365 కార్యక్రమాన్ని ప్రారంభించామని.. యువతతో పాటు అందరూ పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారిగా పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ యోగా డేలో వేలాది మంది పాల్గొన్నారు. ఉదయం 6:30 గంటలకే ఈ కార్యక్రమానికి చేరుకున్న మోదీ.. యోగా చేస్తే వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగా కేవలం వ్యక్తిగత జీవితాన్ని మెరుగుపరచడానికే కాదని, ప్రపంచ భవిష్యత్ కోసం కూడా అవసరమంటూ ప్రధాని మోదీ ప్రసంగించారు. యోగా అనేది ప్రపంచాన్ని భారతదేశంతో అనుసంధానించిందని, ఇది మనుషులను ఒక్కటి చేస్తుందని ప్రధాని అన్నారు. జూన్ 21 ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవంగా మారిందని చెప్పారు. స్వామీ వివేకానంద, రవింద్రనాథ్ ఠాగూర్, శ్రీ అరబిందో వంటి మహనీయులు పుట్టిన గడ్డపై యోగా కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి ఇస్తోందని ప్రధాని అన్నారు. యోగా డేలో ప్రధాని మోదీ మాట్లాడిన ప్రసంగాల్లో ఇదే హైలెట్‌గా నిలిచింది. వృద్ధ్యాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండేందుకు యోగా దోహదపడుతుందన్నారు. 50 ఏళ్ల వయస్సులో 30 ఏళ్ల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఉండాలని, 70 ఏళ్లలో ఎక్కువ వ్యాధులను ఎదుర్కోగలగాలి అంటే అది యోగాతోనే సాధ్యపడుతుందన్నారు. "వయస్సు పెరిగినంత మాత్రాన మనిషి సామర్థ్యం తగ్గిపోదు. 50 ఏళ్ల వయస్సులో 30 ఏళ్ల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఉండాలి. 70 ఏళ్ల వయస్సులో 50 ఏళ్ల కంటే ఎక్కువ వ్యాధులను ఎదుర్కోగలగాలి. అందుకు యోగా ఉపయోగపడుతుంది. యోగా మన శరీరం, మనస్సును అర్థం చేసుకునే జీవితకాల అధ్యయనం లాంటిది" అని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. భగవద్గీతలోని ఒక శ్లోకాన్ని ప్రస్తావిస్తూ యోగా కేవలం శారీరక వ్యాయం కాదు, మానసిక ఆరోగ్యానికి కూడా మార్గం చూపుతుంది. ఏం చేయాలి, ఏం చేయకూడదు అనేది కూడా నేర్పుతుంది అని చెప్పారు. ప్రపంచ శాంతి, మానవ సంక్షేమానికి యోగా దోహదపడుతుందని చెప్పారు. యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమంగా మిగిలిపోకూడదని.. మన జీవితంలో ఒక భాగం కావాలని మోదీ పిలుపునిచ్చారు.



## భారత నౌకాదళంలోకి

# మూడు యుద్ధ నౌకలు

## జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

- దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
- సముద్ర శక్తి బలంగా ఉన్న దేశమే ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ఎదుగుతుంది
- రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని
- యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక సామర్థ్యాలను పెంచనున్న కొత్త నౌకలు

**కోల్‌కతా, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటిచెబుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక 'దూనగిరి', భారీ సర్వే నౌక 'సంశోధక్', జలాంతర్గామి విధ్వంసక నౌక 'అగ్రే' లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ నుంచి నేటి వరకు సాగిన ఈ ప్రయాణం కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోదీ తెలిపారు.

**మూడు నౌకల ప్రత్యేకతలు**

దూనగిరి: ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షిపణులు, మధ్యశ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు.

సంశోధక్: ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను

...మిగతా 2లో

# తమిళనాడులో ఘోర ప్రమాదం

## అమ్మోనియా వాయువు లీకై ఏడుగురి మృతి

- 74 మందికి పైగా తీవ్ర అస్వస్థత, పలువురి పరిస్థితి విషమం
- యూనిట్‌లో వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే ప్రమాదం
- ఘటనపై పూర్తిస్థాయి విచారణకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**తిరువళ్లూరు, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

తమిళనాడులో ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు

...మిగతా 2లో




## తెలంగాణ నుంచి రాజ్యసభ సీటు

# తీసుకోలేను

## మీనాక్షి నటరాజన్

**న్యూఢిల్లీ, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో భాజపా కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. తనపై లీగల్ కేసులేమీ లేవని చెప్పారు. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ స్థానానికి ఆమె వేసిన నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించిన విషయం తెలిసిందే. ఓ కేసు అంశాన్ని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదనే కారణంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ స్పందించారు. భాజపా, ఈసీ లాలూచీపడి తన నామినేషన్‌ను తిరస్కరించారని ఆరోపించారు. ''నా సీటు చోరీ జరిగింది. భాజపా చేస్తున్న కుట్రలు సమాజానికి తెలియజేయాలనే పోరాడుతున్నాం. నాకోసం మరొకరితో రాజీనామా చేయించి తెలంగాణలో రాజ్యసభ సీటు తీసుకోలేను. మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని కాబట్టి అక్కడి నుంచే సీటు కోరుకుంటా. నా కేసుల సమాచారాన్ని కాంగ్రెస్ నేతలు ఇచ్చారనేది పచ్చి అబద్ధం. భాజపా కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తోంది. కేసు ఉన్నంత మాత్రాన నామినేషన్ తిరస్కరణ కాలేదు. భాజపా నేతలను నామినేషన్ రూమ్‌లోకి ఎందుకు అనుమతించారు?'' అని మీనాక్షి నటరాజన్ ప్రశ్నించారు.

## ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు



డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్ కరీంనగర్‌లో ఘటన

2

## రాబోయేది మన ప్రభుత్వమే

# ఇంకో సంవత్సరం ఓపిక పట్టండి

### హనుమాన్ నగర్ బస్తీవాసులకు కేటీఆర్ భరోసా

**హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను "గుంపు మేస్త్రి" అని చెప్పుకుంటూ నిర్మాణాలు చేయాల్సింది పోయి ప్రజల ఇండ్లను కూల్చే పనిలో పడ్డాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హనుమాన్ నగర్‌లో నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. దాదాపు 60 సంవత్సరాలుగా హనుమాన్ నగర్ బస్తీలో నివసిస్తున్న తమను బలవంతంగా తరలించి, ఆ భూములను ప్రభుత్వం అమ్మేసుకోవాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బస్తీవాసులు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పట్టాలను కూడా రద్దు చేసి, తమ భూములను లాక్కోవాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో హనుమాన్ నగర్ ప్రజల జోలికి ఎవరూ రాలేదని తెలిపారు. ఈ ప్రభుత్వానికి సగం కాలం పూర్తయింది. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రంలో

...మిగతా 2లో



# రేవంత్‌కు రామచందర్‌రావు లేఖ

## 'రాహుల్‌తో సమావేశం ఏర్పాటు చేయండి



**హైదరాబాద్, జూన్ (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా.. ఆరు గ్యారంటీలు, హామీల అమలులో దారుణంగా విఫలమైందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ధ్వజమెత్తారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలపై నిలదీసేందుకు, తెలంగాణ ప్రజల గోడు వినిపించేందుకు.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో తమకు అత్యవసరంగా అపాయింట్‌మెంట్ ఇప్పించాలని లేఖలో పేర్కొన్నారు. ఒకవేళ కాంగ్రెస్ నాయకత్వం ఈ అపాయింట్‌మెంట్ ఇప్పించడంలో విఫలమైతే.. అది తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ చేసిన మహా ద్రోహంగా నిర్ధరణ అవుతుందని విమర్శించారు. 2023 అసెంబ్లీ


..మిగతా 2లో

# మూడ్రోజులు ఢిల్లీలోనే..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్

**హైదరాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

ఎన్సీపీ(ఎస్పీ) నేత శరద్‌పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్‌కు శనివారం ముంబయి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆదివారం వెళ్లారు. సోమ, మంగళవారాలు అక్కడే ఉండి పలు అంశాలపై కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఇందులో భాగంగా మెట్రోకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం, రెండోదశ గురించి చర్చించేందుకు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా లేఖ రాశారు. 22, 23 తేదీల్లో సమయమిస్తే ఇద్దరం కలిసి వెళ్లి హైదరాబాద్, తెలంగాణకు అతి ముఖ్యమైన ఈ రెండు అంశాల గురించి చర్చిద్దామని, సమయం ఖరారు చేయించాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో అంశంలో మీ జోక్యాన్ని కోరుతూ



అన్ని వివరాలతో 16న లేఖ రాశానని, సమావేశం ఏర్పాటు చేయిస్తే అవసరమైన రికార్డులు, వాస్తవాలు సమర్పిస్తానని సీఎం తాజా లేఖలో చెప్పారు. అన్ని ఒప్పందాలు, అనుబంధ డాక్యుమెంట్లను కూడా తనతో పాటు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు.



# తమిళనాడులో ఘోర ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి**

ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24-25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడం వల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

# భారత నౌకాదళంలోకి మూడు యుద్ధ నౌకలు

**మొదటి పేజీ తరువాయి**

సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్ వాటర్ మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన నేరుగా తన అధికారిక నివాసానికి వెళ్లాల్సి ఉంది. అయితే, మధ్యాహ్నం 2 గంటలకు దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష ప్రారంభం కానుండటంతో, తన కాన్వాయ్ కారణంగా రోడ్లపై ట్రాఫిక్ జామ్ అయి విద్యార్థులు వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి. అగ్రే: ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, భారత నౌకాదళ అధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌కు రామచందర్‌రావు లేఖ

**మొదటి పేజీ తరువాయి**

ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, సోనియా, ప్రియాంకా గాంధీలు తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి, స్వయంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను నమ్మే జనం కాంగ్రెస్‌కు ఓటేశారని రామచందర్‌రావు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలమవుతున్నా మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, పేద కుటుంబాలు నేటికీ ఆ పథకాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, కాంగ్రెస్ నెరవేర్చని హామీలను నేరుగా రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి నిలదీయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, సీఎం వెంటనే స్పందించి రాహుల్‌తో సమావేశాన్ని ఖరారు చేయించాలని డిమాండ్ చేశారు.

# రాబోయేది మన ప్రభుత్వమే ఇంకో సంవత్సరం ఓపిక పట్టండి

**మొదటి పేజీ తరువాయి**

అభివృద్ధి పేరుతో లూటీలు జరుగుతున్నాయి.. కానీ హైదరాబాద్ నగరంలో ఒక్క ఇటుక కూడా పేర్చలేదని అన్నారు. హనుమాన్ నగర్ బస్తీ మూసీకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. స్థానిక ప్రజలు ఐక్యంగా ఉంటే ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యలను అర్థం చేసుకునే తెలివితేటలు కూడా లేవని కేటీఆర్ అన్నారు. ఇంకో సంవత్సరం ఓపిక పట్టండి... మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. మీ అందరికీ పట్టాలు ఇచ్చే బాధ్యత మాదని హామీ ఇచ్చారు. ఈ ఒక్క సంవత్సరం పాటు మీ ఇండ్లను మీరే కాపాడుకోండి... కాంగ్రెస్ నాయకుల మాటలకు మోసపోవద్దని సూచించారు. పెద్దలకు ఒక నీతి... పేదలకు మరో నీతి అన్నట్లుగా హైడ్రా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి, ప్రస్తుతం స్థానిక ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మేమంతా మీకు అండగా ఉంటాం... ఎవ్వరూ భయపడకండని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎన్నికల హామీల్లో ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని తెలిపారు.

# ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు

**కరీంనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే, డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఇవాళ ఉదయం 41 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. బస్సు అలుగునూరు దాటి కాకతీయ కాలువ సమీపానికి చేరుకోగానే ఇంజిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. వెంటనే గమనించిన డ్రైవర్ ప్రశాంత్, బస్సును రోడ్డు పక్కన ఆపివేశారు. క్షణాల్లోనే ఆయన బస్సు డోర్‌తో పాటు ఎమర్జెన్సీ ద్వారాన్ని కూడా తెరిచి ప్రయాణికులందరినీ కిందకు దింపేశారు. ప్రయాణికులు కిందకు దిగిన నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20 ( ప్రభాత ఉదయం)**

ప్రతి రోజూ యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాంతన్న అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యోగాతో మానసిక, శారీరక ఒత్తిడిలను జయిస్తామన్నారు. సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా జీవించడమే కాకుండా యోగా వలన నూతనోత్తేజం లభిస్తుందని, దీని వలన మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్ , నాగరాజు, అశ్వినీ, ఆయా పద్మ మరియు మల్దకల్ మండల రెడ్ క్రాస్ సెక్రెటరీ భీముడు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండే ప్రాంతాలు

**రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి హర్షవర్ధన్ తెలిపారు. విద్యుత్ తీగల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి పద్మశాలి పురం ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పద్మశాలి పురం, మధుబన్ కాలనీ, టీఎన్జీవోస్ కాలనీ, ఆప్కో కాలనీ, పహల్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పారిశ్రామిక వాడ, ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**శివరాంపల్లిలో...**

శివరాంపల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని చింతల్ మెట్, అక్బర్ హిల్స్, మదీనా మజీద్ పిల్లర్ నెంబర్ 218, పిల్లర్ నెంబర్ 207, పేరడైజ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5 గంటల వరకు పిల్లర్ నంబర్ 241, టీఎస్ పారడైజ్ వెనక, పహాడి, డైమండ్ స్కూల్, అలీ మజీద్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్వి నిర్మాణ, ట్రంప్ విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్ఆర్ఐ, దుర్గాదేవి విద్యుత్



ఫీటర్ పరిధిలో ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డిడి కాలనీ, మెడిసిటీ కాలనీ, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 9, 10, అభ్యుదయ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ 60 యార్డ్స్, మాన్సాన్పల్లి ఎంక్లేవ్, వీరభద్ర కాలనీ, జాహ్నవి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజు తెలిపారు.

**రాజేంద్రనగర్...**

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఫీడర్, గ్రే అండ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాణిక్యమ్మ కాలనీ, మజీద్ ఏరియా, మీసేవ, ప్రధాన రహదారి, రాజేంద్రనగర్ విలేజ్, హనుమాన్ నగర్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో రాల్లగూడ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కోత్వాలు గూడ విద్యుత్ ఫీడర్ పరిధిలోని సామా ఎన్క్లేవ్ , ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్, రాఘవేంద్ర కాలనీ, సిద్దుల గుట్ట, ప్రకాష్ నగర్, మజీద్ గడ్డ, ఎయిర్పోర్ట్ కాలనీ, ఫోర్ట్ గ్రాండ్ కొత్త వాళ్ళు కూడా విలేజ్, ఆర్కే గార్డెన్ , చెన్నమ్మ హోటల్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డు, కోత్వాల్ గూడ డబుల్ బెడ్ రూమ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శంషాబాద్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**మైలార్ దేవుపల్లి లో...**

మైలార్దేవ్పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమ వారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మైలార్దేవ్ పల్లి, ప్రగతి కాలనీ, మొగల్ కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# బహిరంగానే నంబర్ గేమ్ ఆట

## మోసపోతున్న ప్రజలు

## జేబులు ఖాళీ చేస్తున్న కేటుగాళ్లు..

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలంలోని కోతుల గిద్ద స్టేజ్ వద్ద సందట్లో సడే మియా లాగా బహిరంగానే నెంబర్ గేమ్ ఆట నిర్వహిస్తున్నారు. అమాయక ప్రజలను ఆకర్షించి, వారి వద్ద నుండి డబ్బులు గుంజేందుకు కొందరు కేటుగాళ్ళు ఈ తరహా బహిరంగ మోసాలకు పాల్పడుతున్నారు. సౌండ్ బాక్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు భారీ నగదు బహుమతులు ప్రదర్శించి ప్రజలను ఆకర్షిస్తున్నారు. రూ 100, 500, 1000 పెట్టి కూపన్లు కొనుగోలు చేయమంటారు. మీరు నంబర్ ఎంచుకున్నా లేదా డ్రా తీసినా, నిర్వాహకుల మనుషులు తప్ప సాధారణ ప్రజలు ఎవరూ పెద్ద బహుమతులు గెలవలేకపోతున్నారు. డ్రా యాజమాన్యం ఇదంతా ముందే ప్లాన్ చేసిన స్కామ్. లోపలి వ్యక్తులకే బహుమతులు దక్కేలా, నంబర్లను లేదా డ్రాలను ట్యాంపర్ (మార్పులు) చేస్తున్నారు. నెంబర్ గేమ్ ఆట నిర్వహించడానికి పోలీసుల నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా జూదం ఆడిస్తున్నారు ఈ ఆట నిర్వాహకులు ఇతర ప్రాంతాలకు చెందిన కేటుగాళ్లు నిర్వహిస్తున్నారు. అనేకమంది ఈ ఆట బారిన పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు అంటే అతిశయోక్తి కాదు. బహిరంగానే. ఇంత జరుగుతున్న రక్షణ కల్పించవలసిన పోలీసులు ఈ ఆట వైపు కూడా చూడటం లేదని ఆరోపణలు ఉన్నాయి.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత...కేసు నమోదు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 20(ప్రభాత ఉదయం)**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్ ను ఆదివారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం గట్టు మండలం బల్గెర నుంచి రంగాపురం గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న క్రమంలో పోలీసులు ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్ ఓనర్ హరీష్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.




# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పున పరీక్ష

## నీట్ పరీక్షకు 877 మంది అభ్యర్థుల హాజరు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్లతో సజావుగా ముగిసిన నీట్ పరీక్ష.

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం):**

జోగులాంబ గద్వాల జిల్లాలో నీట్ పరీక్షను ఆదివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. గద్వాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలలతో పాటు బాలుర, బాలికోన్నత పాఠశాలలలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో పరీక్షను సజావుగా నిర్వహించారు. మొత్తం 987 మంది అభ్యర్థులకు గాను 877 మంది పరీక్షకు హాజరైనరని, 110 మంది గైర్హాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఉదయం 11:00 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతి ఇవ్వడంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షను సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరిగిందని, పోలీసు బృందంతో ఆయా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును నియమించారన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నీట్ పరీక్షను విజయవంతం చేసినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు, తదితరులు పరీక్షను సజావుగా నిర్వహించేందుకు విధులు నిర్వహించారు.






# యోగతో క్రమశిక్షణతో కూడిన జీవన విధానం

## యోగ నిత్యజీవితంలో ఒక భాగంగా కావాలి.

## పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం)**

ప్రతిరోజు యోగ సాధన చేస్తే క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవంను పురస్కరించుకొని ఆయుష్ ఆధ్వర్యంలో, జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్, పతంజలి యోగ సమితి సహకారంతో గద్వాల ఇండోర్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరంతర యోగ సాధనతో ఉత్సాహంగా ఉంటామని, ఏ పని తలపెట్టిన విజయవంతం అవుతుందని తెలిపారు. ఏ వృత్తిలో ఉన్న వారైనా నిత్యం యోగసనాలు చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు దృఢంగా ఉండడానికి కారణం వారు క్రమం తప్పకుండా ఎక్సర్సైజ్ , యోగ, ధ్యానం సాధన చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకొని నిరంతరం వ్యాయామం చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా మారతారని, ఫలితంగా చదువులో చురుకుదనం పెరుగుతుందన్నారు. యోగ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరికీ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రపంచానికి యోగ ప్రాముఖ్యత తెలిసేలా ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం జరుపుకునేందుకు గుర్తించిందన్నారు. మన దేశం ప్రపంచానికి అందించిన గొప్ప కానుక యోగ అని, యోగ వలన కలిగే లాభాలు తెలుసుకొని ప్రతి ఒక్కరూ నిరంతరం సాధన చేయాలని సూచించారు. యోగతో మనసుకు, శరీరానికి దృఢమైన బంధం ఏర్పడుతుందని ఒత్తిడి లేని జీవన విధానం అలవడుతుందన్నారు. సామరస్యంతో జీవించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలతో కలిసి ముఖ్య అతిథులు పలు యోగసనాలు చేశారు. అనంతరం పలువురు విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణ ప్రత్యేక ఆసనాలతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి , ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆయుష్ మెడికల్ అధికారి క్రాంతి కుమారి, స్టేడియం ఇన్చార్జి బషీర్ అహ్మద్, యోగ శిక్షకులు దేవదాస్,మధుగోపాల్, శ్వేత, వేణు, విశ్రాంత పిడి ప్రభాకర్, పలువురు కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమం తప్పదు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం)**

:దేశానికి వెన్నెముకగా నిలిచిన తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని, రైతు వ్యతిరేక విధానాలు మానుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని బీఅర్ఎస్ నాయకులు మండిపడారు. బీఅర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు ఆదేశాల మేరకు అదివారం ధరూర్ మండల కేంద్రంలో బీఅర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు ఎకరాకు రూ. 10 వేలు ఇచ్చిందని, కాంగ్రెస్ సర్కారు ఎకరాకు రూ. 15 వేలు, రెండు పంటలకు కాకుండా మూడు పంటలకు ఇస్తామని గొప్పలకు పోయిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్‌ను అందించగా ప్రస్తుతం ఐదు, ఆరు గంటలు మాత్రమే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారని మండి పడ్డారు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలో, రైతు బంధు, బీమా పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి గతంలో అన్ని పంటలను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు కేంద్రం కోటా మేరకే కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందాలను చేసుకుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పంటను చివరి గింజ వరకూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, అబ్రహం, భరత్ సింహ్మారెడ్డి, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ప్రశాంతంగా నీట్ పరీక్ష

### ఆలస్యంగా వచ్చి వెక్కి వెక్కి ఏడ్చిన విద్యార్థినీ

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం నేషనల్ ఎలిజబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 600 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 543 మంది హాజరయ్యారు. 57 మంది విద్యార్థులు గైరాహజరు అయ్యారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 360 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 326 మంది పరీక్ష రాశారు. 34 మంది గైరాహాజరు అయ్యారు.



శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నీట్ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు

**ఆలస్యంగా వచ్చి వెక్కి వెక్కి ఏడ్చిన వి .స్పందన :**

నల్గొండ కు చెందిన వి స్పందన కు రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీట్ సెంటర్ పడింది. మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:15 నిమిషాల వరకు పరీక్ష ఉండగా, ఉదయం 11:30 గం టల నుంచే పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిచ్చారు. ఐరీస్ తీసుకోవడానికి, హాల్ టికెట్ తదితర విషయాలను తనిఖీ చేయడానికి ముందుగానే పరీక్షా కేంద్రంలోకి అనుమతిచ్చారు. మద్యాహ్నం 1:30 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించడం జరుగదని అవగాహన కూడా కల్పించారు. అయితే నల్గొండ నుంచి వచ్చిన వి స్పందన మద్నాహ్నం 1:30 గంటల తర్వాత పరీక్షా కేం ద్రం వద్దకు రావడంతో ఆమెను లోపలికి అనుమతించలేదు. దీంతో స్పందన వెక్కి వెక్కి ఏడుస్తు గేటు బయటనే ఉండిపోయింది.

**హాల్ టికెట్‌లో హయత్ నగర్ అని ఉన్నందుకు అక్కడికి వెళ్లా : వి స్పందన**




తనకు ఇచ్చిన హాల్ టికెట్ లో మాణిక్యమ్మ కాలనీ, రాజేంద్రనగర్, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా అని ఉన్నందను హయత్నగర్ వెళ్లానన్నారు. అక్కడ రాజేంద్రనగర్ అని చెప్పడంతో మళ్లీ రాజేంద్రనగర్ కు వచ్చానని, అందుకే ఆలస్యం అయ్యిందన్నారు. రాజేంద్రనగర్ లో సెంటర్ పడితే హయత్ నగర్ అని రాయడం ఏంటన్నారు. అలా రాయకుండ చూడాలన్నారు.

# హైడ్రాలు, బుల్డోజర్లు పేదోళ్ల ఇళ్లపైకేనా.....?

### తలాబ్ లలో , చెరువులలో ఇళ్లు, పాంహౌజ్ లు కట్టుకున్న పెద్దోళ్ల ఇంటికి వెళ్లవా..? ప్రభుత్వానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్న

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం) :**



హైడ్రా లు, బుల్డోజర ఇళ్లపైకే వస్తాయా... పెద్దోళ్ల ఇళ్లపైకి వెళ్లవా.. అంటు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ప్రశ్నించారు. యాబై సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ లోని 350 కి పైగా నివాసాలలో ఉంటున్న వారిని ఖాళీ చేయాలని ప్రభుత్వం చెబుతుండటంతో ఆదివారం కేటీఆర్ హనుమాన్ నగర్ ప్రజలతో సమావేశమై వారికి భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ఉంది పేదోళ్లకు కొత్త ఇండ్లు కట్టించి ఇవ్వడానికి గానీ, కూల్చడానికి కాదని తెలిపారు. హైడ్రాలు, బుల్డోజర్లు హనుమాన్ నగర్ లో ఉండే పేదోళ్ల ఇళ్లపైకే వస్తాయా... దుర్గం చెరువు తలాబ్ లో ఇళ్లు కట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ఇంటికి వెళ్లవా.. రేవంత్ రెడ్డి తమ గ్రామంలో కట్టుకున్న రెడ్డి కుంట ఇంటికి వెళ్లవా.. అంతెందుకు హిమాయత్ సాగర్ జలాశయంలో ఫామ్ హౌజ్ లు, ఇండ్లు కట్టుకున్న మంత్రి వివేక్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇళ్లపైకి వెళ్లవా.. అని ప్రశ్నించారు. హనుమాన్ నగర్ వాసులు ఐఖ్యంగా ఉండి ఒక్క సంవత్సరం తమ ఇళ్లను కాపాడుకోవాలని, మీ వెంట కార్తీక్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మేమంతా ఉంటామన్నారు. సంవత్సరం తర్వాత 2028 చివరలో రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని, అప్పుడు ముఖ్యమంత్రిగా మీరందరు కోరుకుంటున్న కేసీఆర్ వస్తారని, ఆ తర్వాత ఇదే ప్రాంతానికి తాను వచ్చి మీ అందరికి ఇళ్లపట్టాలు ఇస్తానని భరోసా ఇచ్చారు. అందరు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. ఎవరి మాటలు నమ్మవద్దన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో హనుమాన్ నగర్ ప్రజలను ఎప్పుడు డిస్టబ్ చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మ ఖ్యమంత్రి పదవి అంటే గుంపు మేస్త్రీ అని అన్నాడని, గుంపు మేస్త్రీ ఇండ్లు కడుతాడని, కూల్చడని కేటీఆర్ గుర్తు చేశాడు. రేవంత్ రెడ్డి పాలన సగం అయ్యిందని, మరో సగం ఉ ందన్నారు. ఆ సగంలో ఒక సంవత్సరం తర్వాత ఎన్నికలు ప్రక్రియ ప్రారంభమౌతుందని, అప్పుడు ఆయన మాటలు ఎవరు వినరన్నారు. వృద్ధులకు రూ.4వేలు ఇస్తానన్నాడు.... కోడళ్లకు రూ.2500లు, విద్యార్థినీలకు స్కూటీలు, షాదీముబారక్ ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన లక్షా నూటపదహార్లు కాక తులం బంగారం ఇసా నన్నాడు... అవి అని ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నుంచి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తికి ఏం రోగం వచ్చిందో.. ఆయన వెళ్లిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



హనుమాన్ నగర్‌లో మాట్లాడుతున్న కే టీ ఆర్

దానికి హనుమాన్ నగర్ వాసులు స్పందిస్తు ఈ రోజు మీటింగ్ పెడుతున్నారంటా అని బెదిరిస్తున్నాడని చెప్పగా మీరు న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతున్నారని ఎవరేమన్నా పట్టించుకోవద్దన్నారు. మీ వెంట కార్తీక్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. ప్రభుత్వం మీ ఇళ్లకు నోటీసులు ఇస్తే మీ తరపున లాయర్లను మేము పెట్టి పోరాటం చేస్తామని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి ని కార్తీక్ రెడ్డి, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప నివాసులు

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప నివాసులు

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం):**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప (పింక్ క్వార్టర్స్) లో నివాసం ఉండే ప్రజలు త్రాగునీటి కోసం అల్లాడుతున్న ఎవరు పట్టిం చుకోవడం లేదని ఆదివారం ఖాళీ బిందెలతో తాము నివాసం ఉంటున్న ప్రాంతంలో బైఠాయించి నిరసన తెలిపారు. భూ గర్భ డ్రైనేజీ సమస్యలున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ రెండు సమస్యలపై రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే కు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోయారు. తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు.

**సానుభూతి తెలిపిన మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

త్రాగునీటి సమస్య తో పాటు డ్రైనేజీ సమస్య ల కోసం ఖాళీ బిందెలతో లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప క్వార్టర్స్ వద్ద నిరసన కు దిగిన ప్రజలకు మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు. పేద ప్రజల న్యాయమైన కోరికను పరిష్కరించాలన్నారు. మూసీ సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ అంటున్న మ ఖ్యమంత్రి పేదలు నివాసం ఉండే ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## స్థల వివాదంలో పలువురిపై కేసులు నమోదు

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం) :**

ఇతరుల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి నిర్మాణాన్ని కూల్చివేసిన వారిపై రాజేంద్రనగర్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. బాధితుడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ అభ్యుదయ నగర్ కాలనీ కి చెందిన మాజీ వార్డు సభ్యుడు నాగుల నరేందర్ మూడు సంవత్సరాల క్రితం సర్వేనెంబర్ 48,49 లోని 267 గజాల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఈ స్థలం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి చెందిన స్థలం.కాగా ఈ స్థలంలో ఒక గదిని నిర్మించి ఉంది. ఆదివారం తెల్లవారుజామున బి. శ్రీనివాస్ గౌడ్, బి.మల్లేష్ గౌడ్,బి. సుందర్ గౌడ్ లు ఆదివారం తెల్లవారుజామున స్థలంలోకి ప్రవేశించి నిర్మాణాన్ని కూల్చివేశారు.మీ దృశ్యాలని అక్కడే ఉన్నా సిసి కెమెరాలు నిక్షిప్తమయ్యాయి. సీసీ కెమెరాల ఆధారంగా నరేందర్ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా కూల్చివేసిన వారు బండ్లగూడ జాగిర్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్ బంధువులు కావడంతో ఈ వివాదం కాస్త రాజకీయ మలుపు తిరిగింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పూరీ జగన్నాథ్ రథ యాత్ర ను ప్రారంభించి ఊరేగింపు లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## పూరీ జగన్నాథుని దర్శించుకున్న టీడీపీ నాయకులు ఉస్కేమూరి విజయ్ కుమార్

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్ లో ఆదివారం జరిగిన పూరి జగన్నాథ్ రథయాత్ర లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పాల్గొన్నారు. ర్యాలీని ప్రారంభించిన ఆయన కొద్ది దూరం ర్యాలీలో భక్తు ల తో కలసి స్వామి వారి పల్లకి ని మోసారు. భక్తి మార్గం మనిషిని సన్మార్గంలోకి నడిపిస్తుందని, ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి ప్రేందాస్ గౌడ్, నాయకులు తిరుమల వెంకటేశ్ గౌడ్, మానస్ పాండే, సత్యానంద్ పాండే, దిలీప్ మహాంతి, హరీష్, అభిమన్యు, భగవాన్ తాండ తదితరులు పాల్గొన్నారు. పూరి జగన్నాథ్ స్వామి ని దర్శించుకున్న టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్: కాటేదాన్ లో కొలువుదీరిన పూరి జగన్నాద్ స్వామిని టీడీపీ నాయకులు ఉస్కెమూరి విజయ్ కుమార్ ఆదివారం దర్శించుకుని పూజలు చేశారు. మైలార్ దేవుపల్లి డివిజన్ ప్రజలందరు చల్లంగా ఉండాలని మె క్కుకున్నానన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన యువకునిపై కేసు నమోదు

**రాజేంద్రనగర్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**



రాంగ్ రూట్ లో కారును నడుపుతు ఆర్టీసీ డ్రైవర్ పై ఓ వాహనదారుడు కట్టెతో దాడి చేశాడు. ఈ సంఘటన శనివారం ఉదయం రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా పిల్లర్ నెంబర్ 215 వద్ద జరిగింది. ఈ సంఘటన సోషల్ మీడియా లో వైరల్ అయ్యింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో కు చెందిన గోపాల్ అనే డ్రైవర్ పీడీపీ చౌరస్తా లో తాను నడుపుతున్న బస్సును కరెక్ట్ గానే తీసుకువెళుతున్నాడు. రాంగ్ రూట్ లో కారు నడుపుతు వచ్చిన ఓ యువకుడు ఆర్టీసీ డ్రైవర్ గోపాల్ ను కట్టెతో దాడి చేశాడు. ఈ విషయాన్ని గోపాల్ ద్వారా తెలుసుకున్న రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజరు బి క్రిష్ణారెడ్డి సదరు యువకుని పై రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయించారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ సుమన్ దర్యాప్తు చేసు న్నారు.

**ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిని గుర్తించి కఠినంగా శిక్షించాలి : నెటిజన్లు**

పీడీపీ చౌరస్తా లో ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన యువకుని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆర్డీసీ డ్రైవర్లతో పాటు నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం మంచిది కాదన్నారు.



ఫాదర్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ మన్నా చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ ను సన్మానిస్తున్న చర్చ్ యూత్

## మన్నా చర్చ్‌లో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

**బుద్వేల్, జూన్ 21 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ మన్నా చర్చిలో ఆదివారం ఫాదర్స్ డే వేడుకలు నిర్వహించారు. యూత్ సభ్యులు చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు . అనంతరం ఆయన చేత సంఘ సభ్యులు కేక్ కట్ చేయించారు.



ఫాదర్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో సంఘ సభ్యుల తో కలిసి కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్



కాంగ్రెస్ నాయకుడు శివ ముదిరాజ్ కు పార్టీ కప్పి స్వాగతిస్తున్న బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే సబితా రెడ్డి, రాజేంద్రనగర్ బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

## ఎస్ఆర్ పై ప్రజలకు పార్టీ శ్రేణులు అవగాహన కల్పించాలి: కేటీఆర్

### కేటీఆర్ సమక్షంలో బి.ఆర్.ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకుడు శివ ముదిరాజ్

**రాజేంద్రనగర్,జూన్20 (ప్రభాత ఉదయం)**

ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని మాజీమంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం శంషాబాద్ లోరాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులుబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ .టి. రామారావు రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సందర్శించి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై పార్టీ శ్రేణులకు విస్తృతంగా వివరించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు .అనంతరం హనుమాన్ నగర్‌ను సందర్శించిన కేటీఆర్ అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి , ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ శ్రీధర్ తో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకుని స్పందించారు.ఈ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పి శివ ముదిరాజ్ కేటీఆర్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పూర్వం రెండు సార్లు డివిజన్ అధ్యక్షుడిగా , ఉ ద్యమకారుడిగా పనిచేసిన శివముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి సొంత గూటికి చేరారు. ఆయనతో పాటు శ్రీ అయాజ్ షరీఫ్, సతీష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కలిసి పనిచేసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య ఉద్యమం పోస్టర్ విడుదల

**రాజేంద్రనగర్, జూన్20 (ప్రభాత ఉదయం)**

అహం సూత్ర సోషల్ ల్యాబ్ ఆధ్వర్యంలో పెద్ద తాళ్లకుంట పార్కులో ఆదివారం "సామాజిక ఆరోగ్య ఉద్యమం " పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. విశ్వ సస్టైనబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినయ్, యోగా మాస్టర్ సునీల్ బిరాదర్, స్థానిక రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు మల్లారెడ్డి కొమురయ్య, విజయ్, వెంకటేష్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కొండమీది హరి,సహదేవరెడ్డి, సామాజిక కార్యకర్త మేడం మధు అహం సూత్ర సోషల్ ల్యాబ్ వ్యవస్థాపకులు అజిత్ రాచూరి తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ సర్కారు రైతు బీమాతో కొండంత అండగా నిలిచింది:

### కె.టీ.దొడ్డి మండల బీఆర్ఎస్ నాయకులు

గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు.. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆదివారం కె.టీ.దొడ్డి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రెండు రోజుల క్రితం జరిగిన కేబినెట్ సమావేశంలో.. కేంద్రం ఇచ్చిన టార్గెట్ కంటే ఒక గింజ ధాన్యం కూడా ఎక్కువ కొనుగోలు చేయమని మంత్రులు, ముఖ్యమంత్రి ప్రకటించడం అత్యంత బాధ్యతారాహిత్యం అని అన్నారు. గతంలో ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు మాట తప్పడం దుర్మార్గం అని అన్నారు. పంటలు పండించడం మొదలుకుని.. యూరియా కొనుగోలు, గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోళ్లు, తరలింపు.. ఇలా ప్రతి విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది అని విమర్శించారు. గత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీరు, గోదాములు, కొనుగోలు కేంద్రాలు, రైతువేదికలు, రైతుబంధు, రైతుబీమా అందించి రైతులను ఎంతో ప్రేమగా చూసుకున్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం దేశానికి వెన్నుముక లాంటి రైతును నిలువునా ముంచుతోంది. అప్పటి సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా ప్రీమియం చెల్లించి.. రైతు చనిపోతే ఆ కుటుంబానికి రూ.5 లక్షల కొండంత అండను అందించింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.440 కోట్ల బీమా సొమ్ము కట్టకపోవడం వల్ల చనిపోయిన రైతు కుటుంబాలకు బీమా రావడం లేదని, ఇప్పటికైనా చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలి అని అన్నారు. రైతుబంధు (రైతుభరోసా) విషయంలో ఎకరా, రెండెకరాల చొప్పున ఇస్తూ.. అదేదో ఘనకార్యం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు మీటింగ్‌లు పెడుతున్నారు. కాని ఆ మీటింగ్‌ల కోసమే ఐదారు కోట్లు ఖర్చు చేస్తూ ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నక్క రవి, యు.వీరారెడ్డి, కురవ సురేష్, కావాలి గోపి, సద్దల ఈరప్ప, బల్గెర దుబన్న, బల్గెర వీరన్న, కిష్టప్ప, యు. వీరేష్, జయప్ప, జగదీష్, గోవిందు, రంగయ్య, గద్వాల కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# కొండాపురంలో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంప్

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 21(ప్రభాత ఉదయం):**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది.మహబూబ్ నగర్ లోని ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ సౌజన్యంతో 20 మంది నిపుణులైన డాక్టర్లు (ఆర్థో, డెర్మటాలజీ, పీడియాట్రిక్, గైనకాలజీ, ఐ, జనరల్ మెడిసిన్) గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం గ్రామానికి చెందిన 28 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం సేవాలందించిన వైద్య బృందాన్ని, ఆశా వర్కర్లను క సన్మానించారు, "గ్రామ ప్రజల ఆరోగ్యం కోసమే ఈ చిన్న ప్రయత్నం. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను కొండాపురంలో నిర్వహిస్తాం అని గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా వందలాది మంది గ్రామస్తులు లబ్ధి పొందారు. ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు జమన్న, నాగరాజు, పద్మ రెడ్డి, మల్లేష్, ఐజ్జ వీరేష్, తిమ్మారెడ్డి, ప్రభాకర్, ఆశా వర్కర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్

**అమరావతి,జూన్21 (ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు.ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర-2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంస్కృతిని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గంట పాటు యోగా, ధ్యానం, ప్రాణాయామంకు కేటాయిస్తే అసలు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరమే రాదని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అనాధలకు ఆహార ప్యాకెట్ల పంపిణీ



వృద్ధుడికి ఆహార పొట్లం అందజేస్తున్న సేవా సమితి సేవకుడు రామకృష్ణయ్య శెట్టి



సేవా సమితి ఆధ్వర్యంలో తయారు చేస్తున్న తిను పదార్థాలు

**తార్నాక, జూన్ 20(ప్రభాత ఉదయం)**

శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నగరం లోని వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఉంటున్న అనాధలకు ఆహార పాకెట్లను అందజేశారు.ఆదివారం హైదరాబాద్ అంబర్ పేట సమితి నిర్వహించిన నారాయణ సేవ నేతృత్వంలోతార్నాక మెట్టుగూడ గాంధీ హాస్పిటల్ చదరఘాట్ నింబోలి అడ్డా ఉప్పల్ ప్రాంతాల లో సుమారు 144 మందికి ఆహారము పాకెట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో సమితి సేవాదళ్ సభ్యులు నరేందర్ గుప్త , రామ కృష్ణయ్య గుప్త ,శివ కుమార్ గుప్త,శంకర్ గుప్త ,.ప్రమోద్ కుమార్,రమణయ్య,గిరి ,సంకీర్తన,గాయత్రి ,దీపిక ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దాల్చిన చెక్క, మిరియాల టీతో..

# మీ షుగర్ లెవెల్స్ దెబ్బకు దిగివస్తాయి



షుగర్ (డయాబెటిస్ ) బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. డయాబెటిస్ ఉన్నవారు షుగర్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంచుకునేందుకు రకర కాల వైద్య విధానాలను ఉపయోగిస్తున్నారు. అయితే మన వంటింట్లో రోజువారీ వంటకాల్లో వాడేమసాల దినుసుల ద్వారా షుగర్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులంటున్నారు. ప్రాచీన కాలం నుంచి అనేక సుగంధ ద్రవ్యాలను వంటకాలలో వాడుతున్నాం.. వాటిలో దాల్చిన చెక్క, మిరియాలు వంటి మసాలా దినుసులను ఆహారం రుచిని పెంచేందుకు ఉపయోగించినప్పటికీ అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. షుగర్ ఉన్న వారు దాల్చినచెక్క, మిరియాలు క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకుంటే షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేసుకోవచ్చంటున్నారు. మీ రోజువారీ టీలో దా ల్చినచెక్క, మిరియాలు జోడించడంతో చక్కెరను కంట్రోల్ చేస్తుంది. దాల్చినచెక్క అనేది సిన్నమాల్డిహైడ్ సిన్నమిక్ యాసిడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళ నాలను కలిగి ఉండే తీపి మసాలా.రక్తంలో చక్కెర స్థాయిలపై వాటి సంభావ్య ప్రభావాలను అధ్యయనం చేశారు. దాల్చినచెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తుందని పరిశోధనలో తేలింది, కణాలు రక్తప్రవాహం నుండి గ్లూకోజ్‌ను బాగా గ్రహించేలా చేస్తాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను బాగా నియంత్రించడానికి దారితీస్తుంది. టీలో వీటిని కలిపిన్నపుడు దాల్చినచెక్క ఒక రుచిని ఇస్తుంది. ఇది తరచుగా సహజ స్వీటెనర్ ప్రత్యామ్నాయంగా ఉపయోగించబడుతుంది.

టీలో మిరియాలు జోడించడం వల్ల దాని రుచి పెరుగుతుంది. ఇది టీలోని ఇతర పదార్థాల నుంచి పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది. ఇది మొత్తం ఆరోగ్య ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.మంచి రుచి, ఆరోగ్య ప్రయోజనాల కోసం తాజా దాల్చిన చెక్కలను లేదా గ్రౌండ్ దాల్చిన చెక్క పొడి, మిరియాల పొడిని తీసుకోండి.

తయారీ విధానం: ఒక గిన్నెలో అవసరమైన మొత్తంలో నీటిని తీసుకొని స్టవ్ మీద నీటిని మరిగించి అందులో చిటికెడు దాల్చిన చెక్క లేదా చిటికెడు దాల్చిన చెక్క పొడి , ఎండుమిర్చి వేయాలి. సుగంధ ద్రవ్యాలు వాటి రుచులను గ్రహించడానికి కొన్ని నిమిషాలు ఉడకనివ్వండి. నీరు ఆరిన తర్వాత వడకట్టి తాగాలి.. దాల్చినచెక్క , మిరియాలు మీ టీకి అదనపు రుచులను జోడిస్తుండగా, ఇది మధుమేహాన్ని కూడా నియంత్రించగలవు. ఈ సుగంధ ద్రవ్యాలు ఇన్సులిన్ సెన్సిటివిటీ , జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608